RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 313 పేజీలు : 6 వెల: రూ : 2 గురువారం , 4- ఏప్రిల్ 2024

## కష్టపడండి.. కలిసికట్టుగా ముందుకు సాగండి.

**మెదక్ సీటు మనకు ప్రతిష్టాత్మకం...**
**మహానేత ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన స్థానం ఇది...**
**మెదక్ లో పార్టీ కి పూర్వవైభవం తీసుకుని వద్దాం..**
**సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దాం..**
**మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**







పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జి లు శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గల ఇంచార్జిలు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహానేత ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ప్రతిష్టాత్మకమని ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బిజెపి పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని ఇదే అదనుగా నాయకత్వమంతా కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని ప్రచారంలో మన పథకాలే ప్రచారస్త్రాలుగా వినియోగించుకొని విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పఠాన్ చెరు ,నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిలు కాటా శ్రీనివాస్ గౌడ్,రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,పూజాల హరికృష్ణ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ 7వ రోజు బస్సు యాత్రకు అపూర్వ స్పందన.



సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఏడో రోజు చిత్తూరు జిల్లాలో కొనసాగింది. అమ్మగారిపల్లె నుంచి బయల్దేరిన ఏపీ ముఖ్యమంత్రి యాత్రకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అమ్మగారిపల్లె నైట్ స్టే పాయింట్ దగ్గర సీఎం జగన్‌ను అన్నమయ్య, చిత్తూరు జిల్లా వైసీపీ నేతలు కలిశారు. కుప్పంకు చెందిన సుబ్రమణ్యంనాయుడు, కృష్ణమూర్తి, బేతప్ప వైసీపీలో చేరారు. కుతూహలమ్మ కుమారుడు హరికృష్ణ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సీఎం జగన్ బస్సుయాత్ర మతుకువారిపల్లెకు చేరుకుంది. దారిపొడవునా సీఎం జగన్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మధ్యమధ్యలో తనను కలిసేందుకు వచ్చిన వారితో మాట్లాడారు సీఎం జగన్. పెరాలసిస్ బాధితుడు ముఖేశ్‌కు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అక్కడి నుంచి కల్లూరు చేరుకున్న సీఎం జగన్‌కు జనం నీరాజనం పలికారు. కల్లూరు ప్రధాన మార్గం పొడవునా ముఖ్యమంత్రి జగన్‌ను చూసేందుకు ప్రజలు వెల్లువలా తరలివచ్చారు. సీఎం జగన్ వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం చంద్రగిరి నియోజకవర్గం దామలచెరువు చేరుకున్న ముఖ్యమంత్రి జగన్ బస్సు యాత్రకు విశేష స్పందన లభించింది. సుమారు 20 క్రేన్లతో భారీ గజమాలలు ఏర్పాటు చేసి జగన్‌కు స్వాగతం పలికారు. అక్కడి నుంచి పూతలపట్టు చేరుకున్న సీఎం జగన్ బహిరంగ సభలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో విశ్వసనీయత ఒకవైపు, మోసం మరోవైపు ఉన్నాయని జగన్ అన్నారు. రాబోయే ఎన్నికలు మోసం చేసే చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధమని కామెంట్ చేశారు. తనపై అందరూ కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరికి ఓటేస్తే భవిష్యత్ మారుతుందో ఆలోచించి ఎన్నికల్లో ఓటు వేయాలని ప్రజలను కోరారు.

## ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి..

### సీఈసీతో తెలంగాణ సీఎస్ శాంతి కుమారి



రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్, కేంద్ర ఎన్నికల కమీషనర్లు జ్ఞానేశ్వర్ కుమార్, డా. సుఖ్ బీర్ సింగ్ లు బుధవారం ప్రత్యేకసమావేశాన్ని నిర్వహించారు. ఇందులో అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవీ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివరించారు. రాష్ట్రంలో మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది ప్రశాంతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, భూపాల పల్లి, ములుగు జిల్లాలపై, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్‌తో సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. తెలంగాణకు 860 కిలోమీటర్ల నాలుగు రాష్ట్రాల సరిహద్దు ఉందని, 154 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా శాఖలు సరిహద్దు రాష్ట్రాలతో కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహించాయని వివరించారు. ఇప్పటివరకు రూ. 69 .66 కోట్లను స్వాధీన పర్చుకున్నామని, వీటిలో రూ. 27 .38 నగదు, 10 కోట్ల విలువైన మద్యం, రూ. 16 .14 విలువైన డ్రగ్స్, నార్కోటిక్స్ స్వాధీన పర్చుకోగా, రూ. 7 .49 కోట్ల విలువైన మెటల్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. రాష్ట్రానికి 60 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు వచ్చాయని, మరో 100 కంపెనీల బలగాలు త్వరలోనే రానున్నాయని వివరించారు. మర్చి 16 వతేదీ నుండి ఇప్పటివరకు 6022 మందిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామని తెలియజేశారు.

## అరెస్టును సవాల్ చేసిన అరవింద్ కేజ్రీవాల్..



**తీర్పును రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు..**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపింది. మద్యం పాలసీ కేసులో ఆయనను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు. ఈడీ తనను అరెస్టు చేయడాన్ని కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు పిటిషన్‌పై ఇరువర్గాల వాదనలను విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును వ్యతిరేకిస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు హైకోర్టు ఈడీకి సమాధానం కోరగా.. ఈడీ స్పందనను తెలిపింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పీఎంఎల్‌ఏలోని సెక్షన్ 50 కింద కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారం చూపలేకపోయిందని సింఘ్వీ తెలిపారు. ఈడీ మొదటిసారి సమన్లును 2023 అక్టోబర్ 30న పంపిందని.. తొమ్మిదోసారి 2024 మార్చి 16న పంపిందని.. మొదటి.. చివరి సమన్ల మధ్య ఆరునెలల సమయం గడిచిందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు ఈడీ అరెస్టు చేసిందని ఆరోపించారు. కేజ్రీవాల్ పార్టీని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుందని.. ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని.. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా అరెస్టు జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు ఈడీ కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని.. కేజ్రీవాల్ విషయానికి వస్తే దర్యాప్తు ముగియలేదని ఈడీ తరఫున విచారణకు హాజరైన ఏఎస్‌జీ రాజు తెలిపారు. మనీలాండరింగ్‌లో నేరం స్పష్టంగా ఉందని.. ఇందులో సందేహాలకు తావులేదన్నారు. పిటిషనర్ వాదనలు బెయిల్ పిటిషన్‌లా ఉన్నాయని.. అరెస్టును రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్‌ను కాదని ఏఎస్‌జీ పేర్కొన్నారు. కేజ్రీవాల్ అరెస్టును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఈడీ వ్యతిరేకిస్తూ.. ఈ కేసులో దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, కేజ్రీవాల్ విషయానికి వస్తే దర్యాప్తు ముగియలేదని పేర్కొంది. అరవింద్ కేజ్రీవాల్ ద్వారా ఆప్ మనీలాండరింగ్ చేసిందని, ఈ నేరం పీఎంఎల్‌ఏలోని సెక్షన్ 70 కిందకు వస్తుందని ఈడీ కోర్టులో దాఖలు చేసిన సమాధానంలో పేర్కొంది.

## హైలైట్స్

### తెలుగు రాష్ట్రాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు



తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకీ ఎండలు మండిపోతున్నాయి. వడగాలుల తీవ్రత కూడా అధికమైంది. భానుడి ప్రతాపంతో తెలంగాణ వ్యాప్తంగా 70శాతం పైన 40 డిగ్రీలకుపైగా టెంపరేచర్ నమోదవుతోంది. ఉత్తర తెలంగాణలో 42, 43 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణలోని నిర్మల్ జిల్లా నర్సాపూర్‌లో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మరో మూడు రోజులపాటు హీట్ వేవ్ పరిస్థితులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని హెచ్చరిస్తోంది. ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు నిప్పుల కొలిమిలా మారాయి. సాధారణం కంటే 4-6 డిగ్రీల మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అన్ని చోట్లా పగటి ఉష్ణోగ్రతల తీవ్రత 40 డిగ్రీలకు పైగానే నమోదవుతోంది. మరో 3 రోజులపాటు భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఏపీలో పలు మండలాల్లో తీవ్ర వడగాల్పులతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నైరుతిగాలులు, ఎల్‌నినో ప్రభావంతో జూన్ చివరి వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఈ వేసవిలో ఎండలు ఎక్కువగానే ఉంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఏపీ, తెలంగాణలో గురువారం నుంచి పగటిపూట ఉష్ణోగత్రలు మరింత పెరగనున్నాయని వాతావరణశాఖ తెలిపింది. వడగాల్పులు కూడా తీవ్రంగా ఉంటాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇక ఎండల నేపథ్యంలో ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలలో విద్యార్థులకు కనీసం మూడుసార్లు వాటర్ బ్రేక్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఏప్రిల్, మే, జూన్‌లోనూ అధిక ఎండల ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీలయినంతవరకూ ఓర్ఎస్, చలువ చేసే ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

### ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ప్రిలిమ్స్ ఫలితాల విడుదల తేదీ ఇదే.




అమరావతి, ఏప్రిల్ 3: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఈ ఏడాది ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. 24 జిల్లాల్లో దాదాపు 1327 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష జరిగి 2 నెలలు గడుస్తోన్న ఫలితాలు మాత్రం ఇంకా వెడువల లేదు. దీంతో అభ్యర్థులు ఎప్పుడెప్పుడు ఫలితాలు ప్రకటిస్తారా? అని ఎదురు చూస్తున్నారు. ఇక ఈ నెల 13వ తేదీ లోగా గ్రూప్ 2 ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను ఏపీపీఎస్సీ సాధారణంగా 1:50 నిష్పత్తిలో ప్రకటిస్తుంది. అయితే ఈ సారి నిర్వహించిన గ్రూప్ ప్రిలిమ్స్ ఫలితాలను మాత్రం 1:100 నిష్పత్తిలో ఫలితాలు ప్రకటించాలని అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీకి, ప్రిలిమ్స్ పరీక్ష తేదీ మధ్య తక్కువ సమయం ఉందని, సన్నద్ధతకు మయం సరిపోకపోవడంతోపాటు ప్రశ్నపత్రం కఠినంగా ఉండడం తమను తీవ్ర నిరాశకు గురిచేసిందని వాపోతున్నారు. పైగా ఇండియన్ సొసైటీ చాప్టర్‌కు సంబంధించిన పుస్తకాలు మార్కెట్లోకి ఆలస్యంగా రావడం వంటి ఇబ్బందుల కారణంగా ఆశించిన స్థాయిలో పరీక్షకు సన్నద్ధం కాలేకపోయామని అభ్యర్థులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కో పోస్టుకు 100 మంది చొప్పున మెయిన్స్ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించాలని అభ్యర్థులు కోరుతున్నారు. ఈ మేరకు ఏపీపీఎస్సీకి పలువురు అభ్యర్థులు తమ అభ్యర్థనలు పంపిస్తున్నారు. దీనిపై కమిషన్ సానుకూలంగా స్పందించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రిలిమ్స్ ఫలితాల విడుదలనాటికి దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక తాజాగా జరిగిన గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి కూడా ఇదే విధమైన అభ్యర్థనలు వస్తున్నాయి. గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో పోస్టుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కో పోస్టుకు

# ఉప్పల్ లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి







ఉప్పల్, ఏప్రిల్ 3 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతుంది. రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజ్ లో మార్నింగ్ వాక్ లో భాగంగా బుధవారం ఉదయం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రచారం చేశారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంటు నుంచి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి మన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు సునీత మహేందర్ రెడ్డిని కూడా ఇదే తరహాలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కంది ఆగి రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,సుర్వి మురళి గౌడ్ ,తవీడబోయిన గిరిబాబు , ,శ్రవణ్ రెడ్డి ,ఆకారపు అరుణ్ ,రఘుపతి రెడ్డి ,గణేష్ నాయక్ ,లింగంపల్లి రామకృష ,వెంకటేశ్వర్ రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,పేట మురళి ముదిరాజ్ ,గరిక సుధాకర్ ,ధర్మ నాయక్ ,కరిప శంకర్ ,ఉపేందర్ రెడ్డి ,సల్మాన్ బాబు ,భాస్కర్ గంగపుత్ర ,రాజు అన్న ,పవన్ ,అనిల్ ,సందీప్ ,రామ్ నాయక్ భాస్కర్ ,సత్తి అన్న ,సతీష్ గౌడ్ ,విసు ,సతీష్ పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారదను సత్కరించిన చింతల నిర్మల రెడ్డి





చిలుకా నగర్, ఏప్రిల్ 3 ( వాస్తవ తెలంగాణ ): మహిళ కమిషన్ చైర్ పర్సన్( ఉమెన్) నేరెళ్ళ శార దా ను బేగంపేట్ వారి నివాసంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో మహిళా నేతలు మర్యాద పూర్వకంగా కలిసి మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా నేరెళ్ల శారద ఎన్నికైన సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశా-రు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించేందుకు మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వెల్లడించారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ పైన ఈటెల రాజేందర్ అనుచరుల వీరంగం ఖండిస్తున్నాం : తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 03( వాస్తవ తెలంగాణ న్యూస్) : ఈనెల సోమవారం ఏప్రిల్ ఒకటో తారీకు హైదరాబాదులో గల ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో బిజెపి నాయకుడు మాజీమంత్రి ఈటల రాజేందర్ అనుచరులు చేసిన దాడులు రాజ్యాంగ విరుద్ధమని మీడియా ను అగౌరవ పరచడమేనని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు. ఎటువంటి జీతభత్యాలు వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేసే మీడియా పైన గౌరవభావంతో ఉండాల్సిన రాజకీయ నాయకులు వారి అనుచరులు ఇలా ప్రెస్ క్లబ్ లోనే ఏకంగా దాడులకు పాల్పడడం దారుణమైన చర్య అన్నారు. తాము ఏం చేసినా అడిగే వారు లేరన్న ధైర్యంతో ఇలా చేసి ఉంటారా...? అని ప్రశ్నించారు. వెంటనే జర్నలిస్టు సమాజానికి భేషరతుగా ఈటెల రాజేందర్ అనుచరులు లేదా వారి తరుపున ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టడానికి వచ్చిన దళితులపైన ఉన్న ఆగ్రహాన్ని ఈటెల రాజేందర్ అనుచరులు ప్రెస్ క్లబ్ పైన,ప్రెస్ మీట్ లో పాల్గొన్న విలేకరుల పైన దాడులకు పాల్పడడం అమానుషమన్నారు. ప్రెస్ క్లబ్ లో ఉన్న ఫర్నిచర్ ను,లోగోలను మైకులను ధ్వంసం చేసినట్లుగా తమ దృష్టికి వచ్చిందని ఎవరైతే ఈ దాడులకు పాల్పడ్డారో వారు వెంటనే నష్టపరిహారం చెల్లించి విలేకరులకు క్షమాపణ చెప్పితీరాలని యాదగిరి డిమాండ్ చేశారు. రాజకీయంలో మంచి పేరు సంపాదించుకున్న ఈటెల రాజేందర్ ఇలా చేయడం అనేది సరైనది కాదన్నారు. సమాజంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని విలేకరుల పట్ల ఏ విధంగా నడుచుకోవాలో తెలియని అనుచరులను ఈటల రాజేందర్ ఎలా దగ్గరకు రాణిస్తున్నారో...? అని ప్రశ్నించారు. ఇలాంటి వారితో రాజేందర్ కు చెడ్డ పేరు వస్తుంది, రాజకీయ జీవితానికి దెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని సంగతి రాజేందర్ గుర్తుపెట్టుకుంటే మంచిదని అన్నారు. మీడియాతో పెట్టుకుని బతికి బట్ట కట్టిన వారు ఎవరూ లేరని అన్నారు. ఏది ఏమైనా జర్నలిస్టులకు క్షమాపణ చెప్పి మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని దాడులకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ తరపున డిమాండ్ చేస్తున్నట్లు యాదగిరి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి, సూర్యాపేట పట్టణ కమిటీ సభ్యులు దేశ గాని వెంకటరమణ

# శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





ఉప్పల్, ఏప్రిల్ 3( వాస్తవ తెలంగాణ ): చిలుక నగర్ డివిజన్ కళ్యాణపురి శ్రీ సీతారామ కాలనీ లో శ్రీ కోదండ రామస్వామి సీతా లక్ష్మణ హనుమత్ విశ్వక్షేణుడు విగ్రహ ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో చిలుకా నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్,బి ఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, గడ్డం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూదందలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేత



ఖమ్మం వాస్తవ తెలంగాణ న్యూస్: భూ దందాల పై మంత్రి తుమ్మలకు ఉపేంద్ర బాయి వినతి. ఖమ్మం ఏప్రిల్ 3 : గత ప్రభుత్వ హయాంలో యద్దేచ్చగా భూ దందా కొనసాగించిన కొందరు వ్యక్తులు కొత్త ప్రభుత్వం ఏర్పడినా కూడా తమ దందాను కొనసాగిస్తున్నారని , వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బుక్యా ఉ పేంద్ర , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు మంగళవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రాన్ని సమర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రఘునాథ మండలంలోని ఉదయ నగర్ లో సర్వే నెంబర్ 192 లో పేదలకు కేటాయించిన సుమారు 400 ఇళ్లను అక్కడి సర్పంచ్ సర్పంచ్ భర్త ఉప సర్పంచ్ తో పాటు మరికొందరు , మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో అధికారులతో కుమ్మక్కై ఒక్కో ప్లాట్ ను సుమారు లక్ష రూపాయలు చొప్పున అమ్ముకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వారు ఇంకా తమ భూ దందాను కొనసాగిస్తున్నారని విమర్శించారు. పేదలకు కేటాయించిన ఆ ప్లాట్ లను వెంటనే స్వా-ధీన పర్చుకోవడం తోపాటు సర్పంచ్ ఉప సర్పంచ్ మరి కొందరు వ్యక్తులపై క్రిమినల్ తీసుకోవాలని సూచించారు. అలాగే వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారుల పాత్ర గురించి విచారణ నిర్వహించి, వారిపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ మొత్తం అంశాలను వినతి పత్రంలో పేర్కొన్నామని , ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో మీరు నాని సావిత్రిబాయి పూలే మహిళా సంఘం , సావిత్రి మాత సైన్యం నాయకులు ఝాన్సీ , లక్ష్మి ,కవిత ,చందు , కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు మున్సిపల్ అధికారుల సిబ్బంది ధర్నా, అవగాహన ర్యాలీ





**- పాల్గొన్న జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు**

**ఉప్పల్, ఏప్రిల్ 3( వాస్తవ తెలంగాణ ):** రామంతపూర్ ప్రధాన రహదారిపై ఇసుక వ్యాపారం చేస్తున్న వారి వల్ల కలుగుతున్న ఇబ్బందులు ప్రమాదాలపై అవగాహన కలిగించేందుకు బుధవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఉ ప్పల్ సర్కిల్ రామంతపూర్ మెయిన్ రోడ్ పై ఇసుక లారీల ద్వారా రోజు చేస్తున్న ఇసుక వ్యాపారంలో భాగంగా రోడ్డుపై ఇసుక లోడింగ్ , అన్లోడింగ్ చేస్తూ , ఫుట్ పాతులపై కుప్పలు కుప్పలుగా ఇసుక వేసి వ్యాపారం చేస్తున్నందున రోడ్డుపై ఇసుక చెల్లాచెదురుగా , చిన్న చిన్న కుప్పలుగా పడటం వలన మున్సిపల్ సిబ్బంది అట్టి ఇసుకను ఉర్చుటకు చాలా కష్టపడవలసి వస్తోందన్నారు. ఈ లోడింగ్ అన్లోడింగ్ కార్యక్రమం రాత్రి సమయంలో ఎక్కువగా జరుగుతున్నందున నడి రోడ్డుపై ఇసుక వెదజల్లినట్లుగా పడడంతో మున్సిపల్ సిబ్బంది ఉడవడానికి చాలా కష్టంగా ఉండటమే కాకుండా ప్రాణాంతకంగా యాక్సిడెంట్లు అయ్యే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. గతంలో చాలా జరిగాయని, అదే కాకుండా వాహనదారులు స్కిడ్ అయి పడి పలు ప్రమాదాలకు గురికావడం, ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున అలాంటి వాటిపై అవగాహన ఆపడానికి అవగాహన కల్పించడానికి జి. హెచ్. ఎం.సి ఉప్పల్ సర్కిల్ పారిశుధ్య సిబ్బంది , అధికారులు బ్యానర్లతో, ప్లకార్డులతో స్లొగన్స్ ఇస్తూ ధర్నా చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి , ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు , హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం హెచ్ .ఓ. డి చందనా చౌహాన్ , శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్లు ఎస్ .ఎఫ్.ఏ లు, దాదాపు 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక





## -మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి



ఉప్పల్, ఏప్రిల్ 3 ( వాస్తవ తెలంగాణ ): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఉప్పల్ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమ-ేశ్వర్ రెడ్డి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తో కలిసి ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా సునీతా మహేంధర్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మనషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నేతలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) శేర్లింగంపల్లి నియోజకవర్గం / కూకట్ పల్లి మున్సిపల్ ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ,మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ప్రసంగించిన ఎమ్మెల్యే గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను, ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని, కార్పొరేటర్ పోయినంత మాత్రాన ఒరిగేది ఏమి లేదు అని, ఆయన స్వార్థం కోసం ,కుటుంబం స్వార్థం కోసం ,స్వలాభం కోసమే పార్టీ మారినడు తప్ప మరొకటి లేదు అని పెద్దగా పట్టించుకోవాల్సి న అవసరం లేదు అని ఆల్విన్ కాలనీ డివిజన్ బాధ్యత నాది అని , కూత వేటు దూరంలో నా ఇల్లు ఉంది అని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉండి, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు . ఆల్విన్ కాలనీ డివిజన్ లో 90 శాతం పనులు పూర్తి అయినవి అని చెప్పిన కార్పొరేటర్ మరి ఏ ఉద్దేశ్యం తో పార్టీ మారాడో ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరికీ తెలుసు అని , ఎవరు అధైర్య పడలసిన అవసరం లేదు అని , కబ్జాలకు కట్టడి చేస్తా అని, సర్వే నెంబర్ 336 ప్రభుత్వ భూమి లో జరుగుతున్న కబ్జాల పై కలెక్టర్ కు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాము అని, కబ్జా చెరలో ఉన్న ప్రభుత్వ భూమికి విముక్తి కలిపించి, పరిరక్షిస్తాం అని అదేవిధంగా ఆల్విన్ కాలనీ బస్ స్టాండ్ స్థలం కబ్జాకు గురి కాకుండా చూస్తానని , కాలనీ వాసులు మరియు ప్రజల మనోభావాలకనుగుణంగా ,ప్రజల అభిష్టం మెరకు అన్ని వసతులతో, అన్ని హంగులతో కూడిన మంచి కమ్యూనిటీ కట్టిస్తానన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ,మహిళలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# న్యాయవాది రాంగోపాల్ రెడ్డి పట్ల ఎస్ఐ దాష్టికం.

**న్యాయవాది కే రక్షణ లేకపోతె సామాన్యుడి పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్న ప్రజలు.**

మర్రిపాడు(ప్రభాకర్ మేకల //వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా పేద ప్రజలకు అండగా నిలిచే న్యాయవాదిగా సౌమ్యునిగా పేరు తెచ్చుకున్న మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లికి చెందిన ఉదయగిరి న్యాయస్థానాల మాజీ ఏజిపి మన్నే రాంగోపాల్ రెడ్డి అనే న్యాయవాది పట్ల మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథ రెడ్డి చేసిన దాష్టికం పై జిల్లా వ్యాప్తంగా ప్రజాగ్రహం వెళ్లువెత్తుతుంది. ప్రజలకు అండగా నిలిచే న్యాయవాదులకే ఇటువంటి పరిస్థితి ఎదురైతే ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు నెత్తిన టోపీ చేతిలో లాటి ఉంటే తామేమిటో మైమరచిపోయి తాము ఏ వ్యవస్థకు జవాబు చెప్పాల్సిన పరిస్థితి లేదని కొందరు కాకీలు కఠిన్యంతో ప్రవర్తిస్తుంటారు ఇటువంటి వారివల్ల మొత్తం పోలీస్ వ్యవస్తే విమర్శ జడివానలో తడిసి ముద్దవుతుంది ఇక అసలు విశయానికి వస్తే పడమటి నాయుడుపల్లికి చెందిన సుబ్బయ్య అనే ఓ బడుగు వర్గానికి చెందిన వ్యక్తి మద్యం బాటిల్ కొనుగోలు చేసి వస్తుండగా సెబ్ పోలీసులు అతనిని అడ్డగించి పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు ఈ విషయం తెలుసుకొని అసలు ఏమి జరిగింది సదరు సుబ్బయ్య అనే వ్యక్తి చేసిన తప్పేమిటి ఇందులో వాస్తవం తెలుసుకొనేందుకు గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది బాధ్యత కలిగిన గౌరవ ప్రదమైన రాంగోపాల్ రెడ్డి మర్రిపాడు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్ళాడు స్టేషన్ లోకి వెళ్లి అక్కడ ఉన్న సుబ్బయ్య ను తన దగ్గరకు పిలుచుకున్నాడు ఇంతలో ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి ఆగ్రహం కట్టలు తెంచుకుంది తన పోలీస్ స్టేషన్ లో తనముందే తాము తన స్వాదినంలో ఉన్న వ్యక్తిని పిలవడానికి నీకు ఎంత దైర్యమని పోలీస్ స్టేషన్ అంటే తన అడ్డా అని న్యాయవాదైనా మరెవరైనా తాను ఉపేక్షించనని రాంగోపాల్ రెడ్డి పట్ల దురుసుగా ప్రవర్తించి భౌతిక దాడికి పాల్పడి పోలీస్ వారి భాషలో అసభ్య



పదజాలం ఉపయోగించి ని అంతు తెలుస్తానని ఎంకౌంటర్ చేసి కూడా తాను తప్పించుకోగలని ఆ ఎస్ఐ చెప్పడం గర్హనీయమని మండల ప్రజానీకం అభిప్రాయపడుతున్నారు. ఒక వ్యక్తి పోలీస్ కష్టడి లో ఉన్న వారి వద్దకు కూడా వెళ్లే హక్కు న్యాయవాది కి చట్టరీత్యా ఉన్నది ఒక వేల నచ్చకపోతే ఆ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సామ-రస్యంగా చెప్పాలే తప్ప ఇలా దురుసుగా ప్రవర్తించి న్యాయవాది పై దాడి చేసే హక్కు ఎస్ఐ కి ఎవరిచ్చారని న్యాయవాదులు ప్రశ్నిస్తున్నారు వ్యవస్థలలో దేనికదే స్వయం ప్రతిపత్తి కలిగి ఉంటాయి పోలీస్ వ్యవస్థ న్యాయ వ్యవస్థ పరస్పరం ఒకరినొకరు గౌరవించడం సంప్రదాయం జిల్లా పోలీస్ ఉన్నతధికారి అయినా ఎస్పీ స్థాయి అధికారి కూడా న్యాయవాదులు పట్ల గౌరవభావం చూపుతారు అయితే ఒక స్టేషన్ హౌస్ ఆఫీసర్ నేనే రాజు నేనే మంత్రి అనే రీతిలో వ్యవహరించి చట్టాన్ని కాపాడాల్సిన వ్యక్తే చట్టాన్ని దుర్వినియోగం చేసి నిబంధనలు తుంగలో తొక్కి న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించడం ఎంతవరకు సమంజసమని ఫ్రెండ్లీ పోలిసింగ్ అంటే ఇదేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా పోలీస్ ఉన్నతధికారి (ఎస్పీ ) జిల్లాలోని ప్రజలందరి హక్కులను కాపాడే బాధ్యత గల జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్టేట్ ఈ దుశ్చర్య పై సమగ్ర విచారణ జరిపించి ఈ ఎస్ఐ పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు, తోటి న్యాయవాదులు కోరుతున్నారు.

# ఉదయగిరి అంగన్వాడి కేంద్రంలో వ్యాక్సినేషన్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్టణంలోని బీసీ కాలనీ అంగన్వాడీలో బుధవారం వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది సిహెచ్ఓ శివకుమారి పలు రికార్డు పరిశీలించారు అనంతరం గర్భిణీలు బాలింతలు చిన్నారులు వేసవి కాలం దృశ్య తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు గర్భిణీలు తప్పనిసరిగా ప్రతి నెల 9వ తేదీ స్కానింగ్ చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయ-మ్మ కార్యకర్త షేక్ గాజుల జబీన్ ఉన్నారు

# నవోదయ ప్రవేశ పరీక్ష అర్హత సాధించిన విద్యార్థిని

**అభినందించిన మండల విద్యాశాఖ అధికారి**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైనఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి బిసి తెలుగు నందు 5వ తరగతి చదువుతున్న రాపూరి ప్రణీత 2024-25 నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి విద్యార్థిని ఆర్ ప్రణీతను అభినందిస్తూ విద్యార్థుల కుటుంబాలలో పేదరికం పోవాలంటే చదువు ఒక్కటే మార్గమని ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,కృషి,పట్టుదల ఫలితం ఈ నాలుగు సోపానాలను పాటిస్తూ పోతే విజయం తప్పక సాధిస్తారని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు జి నాగయ్య సారధ్యంలో ఐదవ తరగతికి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా నవోదయ శిక్షణా తరగతులు నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులైన షేక్ ఎస్దాని, హకీమ్ గౌస్



బాషా, షేక్ మొహమ్మద్, బి సారధి గాలను ప్రత్యేకంగా అభినందించారు.

# స్వర్ణ లక్ష్మయ్య కుటుంబానికి ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి 10000 ఆర్థిక సాయం అందజేత



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ వీరారెడ్డిపల్లి ఎస్సీ కాలనీ చెందిన స్వర్ణ లక్ష్మయ్య పెన్షన్ కోసం పడిగాపులు కాసి వేసవి తాపానికి తట్టుకోలేక మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆ గ్రామ పంచాయతీ పెద్దలు జి శ్రీనివాసులు రెడ్డి , ఓబుల్ రెడ్డి చేతుల మీదగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి క్రైస్తవ పాల సమాజంలో ఏ బీ ఏం వుండే 27 క్రైస్తవ గ్రామ సోదర సోదరీమణులకు వందనాలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :అయ్యా మన ఉదయగిరి పోల సమాజంలో 27 క్రైస్తవ సంఘాలు కలవు. అందులో ఒకటి బద్వేలు, మరొకటి ప్రకాశం జిల్లా పామూరు మండలం కోడిగుడ్లపాడు నందు కలవు.క్రైస్తవ సంఘాల నుండి పెద్దలందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.ఉదయగిరి ఏబీఎమ్ ఆస్తులు ఇన్ని రోజులు కాపాడుకుంటూ వస్తూ ఉన్నాము.గత 2019లో సంవత్సరంలో పనిచేసిన శాసనసభ్యులు మన భూములను అమ్మేదానికి డిసైడ్ అయిపోయాడు. కానీ ఆ ఆస్తులను ఏ బీ ఏం ఆస్తుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆపుతు వస్తున్నాం.ఈ మధ్యకాలంలో ఏబీమ్ పోల సమాజ ఆస్తులు అమ్మేదానికి ప్రస్తుత శాసనసభ్యులు అడ్డం పెట్టుకొని ఏ బీ ఏం కస్టడీయన్ అనే వ్యక్తి,%శ్రీఖష% ఆఫీసర్ అనే వ్యక్తి ఉదయగిరి ఏబీమ్ ఆస్తుల్ని అమ్మడం చేయబోయారు వాటిని ఉదయగిరి ఏబీఎన్ ఆస్తుల పరిరక్షణ కమిటీ 2014 సంవత్సరం మరియు 2022 సంవత్సరంలో అన్యాకాంతం చేయబోయారు వాటిని ఏబీమ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఆపివేసింది. కావున ఈ మధ్యకాలంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు వారికి తెలిసిన క్రైస్తవ పాస్టర్ల ద్వారా వారి వారి పార్టీలకు ఓట్లు వేయమని చెప్పబోతున్నాను త్వరలో మన తెలుగు బాప్టిస్ట్ సంఘాలలో పాస్టర్లు (దైవ సేవకులు) వస్తూ ఉంటారు పోతూ ఉంటారు వారు చెప్పినట్టు వినాల్సిన అవసరం మనకు లేదు.ఎందుకు ఈ మాట చెబుతున్నాను అంటే మన ఉదయగిరి పూల సమాజంలో పనిచేసే క్రైస్తవం పాస్టర్లు ఎక్కువమంది కనిగిరి పోల సమాజానికి సంబంధించిన వారు. మన ఉదయగిరి పోల సమాజానికి సంబంధించిన నాయకులు ఏ కాడికి ఏబీమ్ ఆస్తుల్ని అమ్ముకోవడానికి వారు చూస్తూ ఉదయగిరి స్టేట్ పేట ఉదయగిరిలో మిద్దె మీద ఇల్లు కడుతున్నారు.కావున ఉదయగిరి బల సమాజంలో ఉండే మిగిలిన 25 సంఘాలు అందులో ఎక్కువ భాగం మన వరికుంటపాడు మండలంలోనే ఎక్కువ ఉన్నాయి.ఈ మధ్యకాలంలో పాస్టర్లకి తెలుగుదేశం పార్టీకి ఒక పెద్ద, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద, తయారై పాస్టర్ల ద్వారా మన సంఘాలని విభజించి పాలించాలిఅని ఆలోచనలో ఈ డబ్బులు తింటూ అలవాటు పడ్డ క్రైస్తవ ఉదయగిరి పెద్దలు తయారు అయ్యారు.కావున ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక నమస్కారాలు చేస్తూ మన ఉదయగిరి ఆస్తుల ను ఎవరైనా అమ్ముకుంటూ మన సంఘాలకు తెలియకుండా అమ్ముకునే నాయకులకి మనము సపోర్టు ఇవ్వవద్దు ప్రతి ఒక్కరూ పెద్ద మనసుతో గుర్తెరిగి మన ఉదయగిరి ఏబీమ్ ఆస్తులను కాపాడుకుందాం భావితర క్రైస్తవ సోదర సోదరీమణులకు దారి చూపిద్దాం. అని ఏబీఎన్ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్ తాతపూడి రాజశేఖర్ అన్నారు

# వ్యాక్సిన్ బాక్స్ లేని మెడికల్ క్యాంపు

**దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎక్కడ మెడికల్ క్యాంపు జరిగిన ఇదే తంతు**

వాస్తవ తెలంగాణ న్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ :ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి వారానికి నెలకి ఒకసారి ఏఎన్ఎం ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది కానీ దానికి భిన్నంగా తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించే కొన్ని మెడికల్ క్యాంపు లలో వ్యాక్సిన్ బాక్స్ లేకుండానే మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఒక తలంపాడు లోనే కాకుండా మిగతా గ్రామాలలో కూడా ఇదేవిధంగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారని వచ్చి



పిచ్చాపాటి మాటలు మాట్లాడుకుని తిరిగి సాయంకాల వెళ్లిపోతారని ఆ గ్రామంలో ఉండే ప్రజలు చెబుతున్నారు దీనిపై సంబంధిత అధికారులు స్పందించగలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# సమిష్టిగా కృషి చేయండి, తెలుగుదేశాన్ని గెలిపించండి.

నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయం ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నమ్మిన వారిని నట్టేట ముంచాడు



జగన్ ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరు కలిస్తేనే విజయం, నలుగురం కలిశాం మంచి మెజార్టీ రావాలి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలంటే వేమిరెడ్డి ఎంపీ కావాలి, కాకర్ల సురేష్ ఎమ్మెల్యే అవ్వాలి..! మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ ఉదయగిరి ఏప్రిల్ 03 వాస్తవ తెలంగాణ ప్రతినిధి...... సమిష్టిగా కృషిచేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరిమండల కేంద్రంలోని కళ్యాణ మండపం నందు సీతారాంపురం ఉదయగిరి మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు బిజెపి నాయకులతో సమీక్ష సమావేశం పరిచయకార్యక్రమాన్ని ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న సీతారాంపురం మండల కన్వీనర్ ప్రభాకర్ రాజు లునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కలయికతో కూడిన పార్టీలలో విభేదాలు సహజమని వాటిని పక్కన పెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. పార్టీలు వేరు వ్యక్తిగతం వేరు అని వ్యక్తిగతాన్ని పార్టీకి రుద్దవద్దని తెలిపారు. చిన్న చిన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు ప్రతి మండలంలో ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకొని వారి ద్వారా విభేదాల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే మేం కూడా రంగంలోకి దిగుతామన్నారు. తిరిగి వైసిపి అధికారంలోనికి వస్తే ప్రతి ఒక్కరం బాధ పడవలసి వస్తుందని తెలిపారు. కనుక కలిసికట్టుగా పనిచేసి తెలుగు దేశాన్ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నైన నన్ను ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసి వారి చేత కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేయించి గెలిపించాలని ప్రార్థించారు. ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని ఇందులో ఎలాంటి సందేహం వద్దని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1982 నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేసిన పతి సైనికుడిని నేను గుర్తించి వారికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ కష్టం వల్లనే మేము ఇక్కడ ఉన్నామని మీరు లేకపోతే మేము లేమన్నారు. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే దానికి కావాల్సిన వనరులు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని అవసరమైన వారు వచ్చి తీసుకువెళ్లారన్నారు. బూత్ కన్వీనర్ లో కష్టపడి పని చేయాలన్నారు. నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. తెలుగుదేశం కార్యకర్తకి ఎలాంటి కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను అన్నారు. కచ్చితంగా అత్యధిక మెజార్టీతో గెలవాలని గెలిస్తేనే మెట్ట ప్రాంతం మైన ఉదయగిరి రాష్ట్రం బాగుపడుతుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నమ్మిన వారిని నట్టేట ముంచాడు వైఎస్ జగన్ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నమ్మిన వారిని నట్టేట ముంచే నమ్మకద్రోహి వైయస్ జగన్ అని అటువంటి వారు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉదయగిరి కళ్యాణమండపం లో జరిగిన టిడిపి నాయకుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలు అయిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటే ఓట్లు వేసిన వారికి సున్నం పూచారని తెలిపారు. మద్యం మైనింగ్ ఇసుక దోపిడీలతో దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు అన్నారు. పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని శ్రీ కాకర్ల సురేష్ గారి నీ గెలిపించాలని ప్రార్థించారు. ఇద్దరు కలిస్తేనే గెలుపు నలుగురు కలిశాం, మెజారిటీ రావాలి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి అత్యంత చైతన్య కలిగిన ఉదయగిరి నియోజకవర్గంలో 2024 మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యంత మెజారిటీతో గెలవబోతుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ చెందిన వారిని ఎమ్మెల్యే చేశారన్నారు. అదేవిధంగా బెజవాడ గోపాల్ రెడ్డి ని ఓడించారన్నారు. బీసీ వర్గానికి చెందిన పొన్నుబోయిన చెంచు రామయ్య ని గెలిపించారన్నారు. ఆ తర్వాత బిజెపి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారిని ఆ తర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి అయిన నన్ను గెలిపించారన్నారు. కూటికి పేదవారైనా గుణానికి కాదని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజల తీర్పు ఉంటుందన్నారు. నాలుగు పర్యాయాలు పోటీ చేసి రెండుసార్లు గెలిచిన అనుభవం, ప్రజల నాడితో చెబుతున్నాను వచ్చేది టిడిపి ప్రభుత్వం గెలిచేది కాకర్ల సురేష్ అన్నారు. గతంలో ఇద్దరు ఒకటైతే గెలిచేవారమని ఇప్పుడు నలుగురం అయ్యామని అత్యధిక మెజార్టీ సాధించాలన్నారు.అందుచేత అత్యుత్సాహానికి పోకుండా కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని విజయ పదంలో నడిపించాలని కోరారు. మెట్ట ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే వేమి రెడ్డి కాకర్ల గెలవాలి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ రాష్ట్ర భవిష్యత్ బాగుండాలన్న పరిశ్రమలు రావాలన్న య-ువతకు ఉద్యోగాలు కావాలన్నా రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రావాలని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వల్లే ఇవన్నీ సాధ్యమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ పేర్కొన్నారు. ఉదయగిరిలో జరిగిన పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కసారి అని అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా తయారయ్యాయి అన్నారు. పది రూపాయలు ఇచ్చి ₹100 తీసుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించాలన్నారు. కనుక తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని కాకర్ల సురేష్ గారిని గెలిపించాలని కోరారు. మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత్ కుమారి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ రియాజ్ సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ జనసేన రాష్ట్ర కమిటీ నెంబర్ భోగినేని కాశీ రావు కార్యదర్శి ఆలూరు రవీంద్ర ఉదయగిరి మండల అధ్యక్షులు కొల్లూరు సురేందర్ రెడ్డి ఉదయ్ నాయకులు కుర్ర కృష్ణ యాదవ్ సీతారాంపురం అధ్యక్షులు తాటిచెట్టి శ్రీనివాసులు ఉదయగిరి మండల నాయకులు పసుపులేటి తిరుపత-య్య బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జనసేన జోన్ ఇంచార్జ్ కే వెంకటేశ్వర్లు మూడు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి కన్వీనర్ల నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలో బూత్ కన్వీనర్ లో అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కఠిన నియమ నిబంధనలతో రంజాన్ జరుపుకోవడం అభినందనీయం : బండి రమేష్

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గంలో వాజిద్ భాష ఆధ్వర్యంలో అల్లాపూర్ ఎస్టి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డితో కలిసి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీకఅని నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ప్రత్యేక సావ-ూహిక ప్రార్థనలు చేయడం రంజాన్ మాసం గొప్పదనం అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, రేష్మ, మరియు స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటిన సిటీ బస్టాండ్ ఆటో డ్రైవర్లు



ఖమ్మం, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఖమ్మం నగరంలోని సిటీ బస్టాండ్ ఆటో డ్రైవర్ రాజు అనే డ్రైవర్ ఇటీవల గుండె జబ్బుతో బాధపడుతున్న విషయం తెలుసుకుని అడ్డా డ్రైవర్ల తరుపున 13000/- రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.%×చీఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆదేశాల మేరకు సిటీ బస్టాండ్ అడ్డా ప్రెసిడెంట్ భూక్య సురేష్ ఆధ్వర్యంలో %×చీఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభాకర్ సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడ్డా డ్రైవర్లు రమేష్, రాముఠత్నం,వీరన్న తదితరులు పాల్గొన్నారు

# వి పి ఆర్ ను ఘనంగా సత్కరించిన లీగల్ సెల్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వింజమూరు మండలంలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను అలాగే నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు అన్నారు. నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ అలాగే నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇరువురు సేవా దృక్పథంతో నియోజకవర్గంలోనూ జిల్లాలోనూ పేద బడుగు బలహీన వర్గాలకు ముస్లిం మైనారిటీలకు అందరికీ తమ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ జిల్లాలోనూ నియోజకవర్గంలోనూ పేద బడుగు బలహీన వర్గాల మనసులు గెల్చుకున్నటువంటి నాయకులు ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థిగా అలాగే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం



నియోజకవర్గం ప్రజలకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఉన్నత విలువలు కలిగిన నేతలుగా గుర్తింపు పొంది సామాజిక సేవలో జిల్లాలోను నియోజకవర్గంలోనూ తనదైన ముద్ర వేసుకున్న టువంటి నేతలు తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయడం సంతోషకరమని ఇరువురు అభ్యర్థులను నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి , లీగల్ సెల్ సభ్యులు మనోరమ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతకు జాగ్రత్తలు పాటించాలి తహశీల్దారు గోపికృష్ణ

చేజర్ల ఏప్రిల్ 3 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)ఎండలు రోజురోజుకు అధిక తీవ్రతగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని తహశీల్దారు గోపికృష్ణ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పత్రికా ప్రకటనతో ఆయన మీడియాతో మాట్లాడారు.సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశంలో ఉండడంతో పాటు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఎండలో తిరగొద్దన్నారు.త్రాగునీరు కొబ్బరి మజ్జిగ తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు.వడదెబ్బకు గురైతే చల్లని గాలి అందేలా చూసుకోవాలని తెలిపారు.భానుడి తీవ్రతకు తగు సూచనలతో అప్రమత్తంగా ఉండాలని కోరారు.



# పక్కదారి పట్టిన కార్యకర్తల సమావేశం



అసహనం వ్యక్తం చేసిన వీ పి ఆర్

ఉదయగిరి ఏప్రిల్ 3 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి, సీతారామపురం మండలాల తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల పరిచయ కార్యక్రమం బహిరంగ సభల మారిపోయింది. బుధవారం స్థానిక ఆల్ కైర్ కళ్యాణ మండపంలో ఈ పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కార్యక్రమ నిర్వహణ తీరు పై అసహనం వ్యక్తం చేయడం విశేషం. రెండు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించుకునే ఆంతరంగిక సమావేశంలోవ్యక్తిగత కోరికలు పొగడ్తలు తప్ప పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి ఓటును ఎలా రాబట్టాలి, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలి అనే అంశాలు ఏమీ లేకపోవడం విశేషం. తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరిచయ కార్యక్రమానికి విచ్చేసిన పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంత త్వరగా క్షేత్రస్థాయిలోకి వెళ్ళగలిగితే అన్ని మంచి ఫలితాలు సాధిస్తామని సూచించారు. పెన్షన్ల పంపిణీని భూతద్దంలో చూపిస్తూ ఎలక్షన్ కమిషన్ చేస్తున్న పని తెలుగుదేశం పై రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారని దానికి అధికారులు కూడా సహకరిస్తున్నారని వెంటనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయి నాయకులు సామాజిక పెన్షన్లు తీసుకునే వికలాంగులు వృద్ధులు, వితంతుల వద్దకు వెళ్లి వారికి పెన్షన్ అందేలాగా చేయాలని పరిస్థితి వివరించి చెప్పాలని సూచించారు. శాసనసభ అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా అందర్నీ కలవాలని ఒక్క ఓటు కూడా ప్రాణవాయువు సమానమని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో వర్గ పోరు లేదంటూనే వర్గాలుగా విడిపోయి వాదోపవాదాలకు దిగడం కోసమెరుపుగా మారింది. రెండు మండలాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు భోజన వసతి కల్పించడంలో కూడా పరిచయ వేదిక నిర్వాహకులు విఫలం కావడం మరింత విశేషం.

# ఉదయగిరి లో 3000 మంది ముస్లిమ్ సోదరుల కి ఇఫ్తార్ విందు అందజేసిన ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పవిత్ర రంజాన్ పండుగ ని నా ముస్లిం సోదర సోదరీమణులు ఆనమ్దమ్ గా జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను ముస్లిమ్ సోదర సోదరీమణులు కి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గం లోని ముస్లిమ్ సోదరులకి పండుగ వాతవరణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.. ఆ అల్లా దీవెనలతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీ తొ ఉదయగిరి నియోజకవర్గం లో గెలుస్తారు... ముస్లిం మత పెద్దలు మరియు ముస్లిమ్ సోదరులు..



# బాల్యారంభ దశ పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి వెంకటాపురం ఏప్రిల్ 3 :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాత్రాపురం గ్రామంలో అంగన్వాడి 2వ సెంటర్ లో బాల్యారంభ దశ పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా పిల్లల యొక్క అభివృద్ధి పరిశీలన పత్రాలను 3 నుండి 4 ,4 నుండి 5 సం. పిల్లల తల్లులకు అందించారు. పిల్లలు ఈ సంవత్సరం లో నేర్చుకున్న పాఠాలను వివరాలను సేకరించారు . ఈ కార్యక్రమం లో సిడిపిఓ శిరీష, ఏసీడిపిఓ ముత్తమ్మ సూపర్వైజర్ పుష్పవతి, సఖి స్టాప్, అంగన్వాడీ టీచర్. సుశింతల.,చుక్కమ్మ. గ్రామస్తులు పాల్గొన్నారు.



# పక్కాగా పదో తరగతి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం.

**- కలెక్టర్ హరి నారాయణన్**

నెల్లూరు, ఏప్రిల్ 3 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):పదో తరగతి ప్రశ్న పత్రాల మూల్యాంకనాన్ని ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ హరి నారాయణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం నెల్లూరు నగరంలోని దర్గామిట్టలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి ప్రశ్న పత్రాల మూల్యాంకనాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు స్పాట్ వాల్యుయేషన్ వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ నెల ఒకటి నుంచి వాల్యుయేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, సుమారు 1700 మంది ఉపాధ్యాయులు ప్రశ్న పత్రాల మూల్యాంకనంలో విధులు నిర్వహిస్తున్నారని డీఈవో చెప్పారు. ఈనెల 8వ తేదీ వరకు ఈ ప్రక్రియ జరుగుతుందని, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, భోజనం అందజేస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట



డిప్యూటీ డిఈవోలు రఘురాం, ప్రసన్న లక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్

# ఈనెల 5వ తారీఖున నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ టి మాణిక్యం :సంగారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఈనెల 5వ తేదీన కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు జగ్గారెడ్డి కార్యాలయంలో బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీజీఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కార్యకర్త జెడ్పిటిసి ఎంపిటిసిలు అందరూ హాజరు కావాలని తెలిపారు. మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారికి సహకరించి బాజీ మెజార్టీతో గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఈనెల 14 వరకు ఓటు నమోదుకు అవకాశం..



**- 10 గుర్తింపు కార్డులతో ఓటు హక్కు. వినియోగించుకోవచ్చు**
**- ప్రియదర్శిని కళాశాలలో కౌంటింగ్**
**- ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత విమర్శలు చేయొద్దు**
**- ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించండి**
**- అన్ని అనుమతులు సకాలంలో మంజూరు చేస్తున్నాం.**
**- ప్రశాంత వాతావరణంలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేద్దాం.**
**- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్**

నెల్లూరు, ఏప్రిల్ 3 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 14వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, అప్పటివరకు వచ్చిన ఓటరు నమోదు దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఈనెల 14 వరకు తమకు అందిన ఫామ్ 6, 6ఎ, 8 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 20,44,815 మంది ఓటర్లు గా నమోదయి ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 7971 ఫామ్ 6 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మే 13 పోలింగ్ రోజున ఓటరు జాబితాలో చిన్న చిన్న తప్పులు, ఫోటోలు సరిగా లేకపోయినా భారత ఎన్నికల సంఘం సూచించిన పది గుర్తింపు కార్డులో ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కూడా ఈ కళాశాలలోని చేపట్టనున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు నామినేషన్ పత్రాలను అందజేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రచారంలో వినియోగించే వాహనాలకు కూడా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రచురించే రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలకు ఎం సి ఎం సి నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. తమ పరిధిలోని అన్ని అనుమతులను కూడా ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో మంజూరు చేస్తున్నట్లు, పార్టీల అభ్యర్థులందరూ కూడా ముందస్తు అనుమతులు తీసుకుని జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, జి నారాయణ, టిడిపి నుంచి సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో రెచ్చిపోతున్న రియల్ వ్యాపారులు.



**కాసులకుకక్కుర్తిపడి కల్లుగీత చెట్లునరికివేత లబోదిపోమంటున్న గౌడ కులస్తులు.**
**పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు.**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : వెల్దుర్తి మండల కేంద్రంలో భూమాఫియారెచ్చిపోతుంది. గ్రామసమీపంలోని సర్వే నెంబర్లోఎకరాలపట్టాభూమి ఉంది ఇందులోనే దేవతల చెరువు ఆయకట్టు ప్రధాన కాలువ ఉంది.కాలువతోపాటు అందులోనే గౌడ కులస్తుల ఉపాధి పొందేందుకు వందలాది ఈత చెట్లు ఉన్నాయి.ఈ క్రమంలోగతనాలుగేళ్ల క్రితం భూమిని క్రయవిక్రయాలు జరిపారు.ఈభూమిఇప్పటికే రియల్ టర్ల చేతిలో రెండుసార్లు బేరసారాలుజరిగి చేతులుమారాయి.ఇదే భూమిని స్థానికంగలరియల్ ఎస్టేట్ వ్యాపారుల తో మరికొందరు అనుచరులతోవాటా కలుపుకొని లక్షల రూపాయలకు భూమిని కొనుగోలు చేసుకొని చదును చేశా-రు.భూమినికొనుగోలు చేసేందుకుమరికొందరుతో రియల్ ట్రర్లో కోట్లాది రూపాయలకు వీక్రయించేందుకు కొద్దిగా నగదు రూపంలో తీసుకొనగా కొనుగోలు చేసిన రియల్టర్లు అందులో ఉన్న ఈత వనాలను తీసివేస్తేనే తమ భూమిని కొనుగోలు చేస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు ఈ క్రమంలోనే గత సంవత్సరం ఈత చెట్ల తొలగింపు ప్రక్రియను భూమి యజమాని చేపడుతుండగా స్థానికులు గౌడ కులస్తులు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో య-జమానిపై మరియు ఈత చెట్ల తొలగింపు వాహనాలపై కేసులు నమోదు చేశారు ఈ సమస్యతో సద్దుమండంతో మరో అడుగు ముందు వేసి ఈత చెట్లను తొలగించేందుకు కొత్త తరహా ఆలోచన ఎంచుకున్నారు ఎక్సైజ్ అధికారుల అండదండలతో వారిచ్చిన సమాచారంతోనే ఈత చెట్లను గీసి చంపివేసి తొలగిస్తేనే అటు గౌడ కులస్తులతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తాము కూడా తమ రికార్డులో ఈత చెట్లు చనిపోతేనే తీసివేస్తేనే ఆధారాలు ఉండయని తమ రికార్డుల్లో చూపుతామని సలహా ఇవ్వడంతో 15 రోజుల నుండి ఇదే భూమిలో గల వందలాది చెట్లను రోజువారిగా గీత కార్మికుల సహాయంతో ఈత చెట్లను ప్రాణాలను అరిస్తున్నారు ఈ తతంగం అంతా తెలిసిన ఎక్సైజ్ అధికారులు రియల్ టర్లు ఇచ్చిన ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఓ రైతు తన వ్యవసాయ భూమిలో చదును చేస్తున్న ప్రక్రియలో ఒకటి రెండు చెట్లను తీసివేస్తేనే గగోలు పెట్టే ఎక్సైజ్ శాఖ అధికారులు వందలాది చెట్లను తొలగించిన అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస-స్తున్నారు.

# సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రేషన్ ఆదాయం రూ. 1,099.02 కోట్లు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :వరుసగా ఎన్నికల కోడ్ ఉన్న రిజిస్ట్రేషన్ల జోరు కొనసాగుతున్నది ఆ శాఖ ద్వారా రాష్ట్ర ఖజానాకు వచ్చే రాబడి భారీగా పెరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన ఆదాయము రూ. 156. 15 కోట్లు పెరిగినది 2023 24 ఆర్థిక సంవత్సరంలో 1,28,124 మస్తులో డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ .1,099.02 కోట్ల రాబడి వచ్చింది అని ఆ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ అధికారులు తెలిపారు.




# సంగారెడ్డి: పకృతి వనములపై కొరవడిన పర్యవేక్షణ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ప్రజలకు అహేల దాన్ని పంచేందుకు గత ప్రభుత్వం పట్టణాల్లో పకృతి వనాలు ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆ వాహనాలపై అధ్వానంగా కనిపిస్తున్నాయి. సరియైన నిర్వహణ అధికారుల పర్యవేక్షణ కురవడంతో అవి బోసిపోతున్నాయి. వానలో నాటిన మొక్కలకు నిరంధించక ఎండిపోతున్నాయి సంగారెడ్డి పట్టణంలో 26 పట్టణ ప్రకృతి వానాలను ఏర్పాటు చేయక చిన్న ప్రకృతి వాహనానికి రూ-పాయలు ఐదు లక్షలు, పెద్దవాటికి రూపాయలు 10 లక్షల నిధులు వెచ్చించారు. అయినా ఉన్నతాధికారులు ఈ ప్రకృతి వాహనాలను పట్టించుకోవడం లేకపోవడంతో నీరందక వాడిపోయి నలిగిపోతున్నాయి. వెంటనే మున్సిపల్ అధికారులు పట్టించుకోని వాటికి నీరు అందేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుచున్నారు.



# సంగారెడ్డి జిల్లా ఆదర్శ పాఠశాల కమిటీ మండల స్థాయి సమావేశం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టి మాణిక్యం :సంగారెడ్డి మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ మండల స్థాయి సమావేశాన్ని ఎంపీడీవో యాదగిరి రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల కమిటీ అన్ని పాఠశాలలో కొనసాగించాలని అన్నారు. యు డైస్ ప్రకారం అవసరమైన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు పంపాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట నరసింహులు మండల సమైక్య సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట యోధుడు,దొడ్డి కొమురయ్య కురుమ 97వ జయంతి వేడుకలు

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:తెలంగాణ రాష్ట్ర రైతాంగ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ తొలి దశ ఉద్యమ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 97వ జయంతి వేడుకలు మేడ్చల్ జిల్లా కురుమ యువ నాయకులు మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య కురుమ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం. వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ వారి చరిత్ర పాఠ్య పుస్తకాలల్లో చేర్చాలని ట్యాంక్ బండ్ పైన దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహం పెట్టాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఒగ్గు శంకర్ కురుమ, మండల కురుమ యువజన సంఘం అధ్యక్షులు ఒగ్గు వెంకటేష్ కురుమ మైల జీతయ్య



కురుమ,ఒగ్గు భాస్కర్ కురుమ, కౌడే రాజు కురుమ. కిట్టు,అఖిల్,అమీర్,ఆలీ,పోచి మేడ్చల్ పట్టణ కురుమ సంఘం నాయకులు,సభ్యులు మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిసివై పార్టీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ను గెలిపించాలి



**-అంబేద్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థిని విద్యార్థులు.**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా .సదాశివపేట మండలం సికింద్రాబాద్, ఓయూ పీజీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం విద్యార్థిని విద్యార్థులు బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ని శాలువాలతో ఘనంగా సన్మానించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయానికి సాంకేతికంగా ప్రకృతి వృక్ష మొక్కను కానుకగా బహుకరించారు. ప్రజా పరిపాలన విధానం పట్ల , చట్టాల పట్ల, ప్రజాస్వామ్య విలువల పట్ల, అవగాహన ఉన్న వ్యక్తి, ప్రజా సమస్యలను పరిష్కరించే వ్యక్తి అయినా బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అని కొనియాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజల యొక్క పరిస్థితులు, స్థితిగతులు గురించి అవగాహన కలిగిన వారే ఈ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తారని అలాంటి నాయకత్వ లక్షణాలున్న బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గారిని అధిక మెజార్టీతో మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని మెదక్ పార్లమెంట్ ప్రజాక్షేత్రానికి అందరికీ పేరుపేరునా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల ద్వారా తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో మోహన్ గారు, కిరణ్ గారు, రాజేష్ గారు, నరేష్ గారు, సాయి కిరణ్ గారు మరియు అంబేద్కర్ విశ్వవిద్యాలయం పీజీ ప్రజా పాలన శాస్త్రము విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం.



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో సాయంత్రం 6:30 హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుంది ఈ హనుమాన్ చాలీసా కార్యక్రమం ప్రతి శనివారం మరియు మంగళవారం జరుగుతుంది కాబట్టి ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా మనవి ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు శివకోటి స్వామి పాల్గొన్నారు

# గోదావరిఖనిలో సింగరేణి కార్మికుడు అమరుడు పుట్ట నారాయణనలభై ఆరవ వర్ధంతి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )గోదావరిఖనిలో తేదీ 05-04-2024 శుక్రవారం రోజున సింగరేణి కార్మికుడు అమరుడు పుట్ట నారాయణ 46వ వర్ధంతి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఈనాటి జిల్లా పెద్దపల్లి ,మండలం రామగిరి, ముస్త్యాల గ్రామస్తుడు సింగరేణి కాలరీస్ కం, లిమి%శ్రీశ్రీ% ఆర్ జీ 1 డివిజన్, గోదావరిఖని 6 ఇంక్లైన్ లో కోల్ పిల్లర్ గా పని చేస్తున్న "ఖని-గని" కార్మికుడు పుట్ట నారాయణ తేదీ 05-04-1978 న తన మొదటి షిఫ్ట్ అనంతరం గోదావరిఖని న్యూ అశోక్ టాకీస్, సింగరేణి సూపర్ బజార్ కు వస్తున్న సందర్భంలో "హైదరాబాదులో రమీజాబి సంఘటన అనంతరం రాష్ట్రమంతట నిరసనలో భాగంగా "న్యూ అశోక్ టాకీస్ సింగరేణి సూపర్ బజార్ దగ్గర పోలీసులు జరిపిన కాల్పులు అమరుడైన విషయం మీకు వీధితమే, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన యొక్క " 46 వ వర్ధంతి " కార్యక్రమాన్ని తేదీ 05-04-2024 శుక్రవారం రోజున సా%శ్రీశ్రీ% 5-00 గం%శ్రీశ్రీ%లకు గోదావరిఖనిలోని స్నేహసాహితీ గ్రంథాలయం,సిద్దార్థ హైస్కూల్ దగ్గర, మార్కండేయ కాలనీ, గణేష్ నగర్, గోదావరిఖని నందు నిర్వహించుతున్నాము,కావున ప్రజలు ప్రజాసామీకవాదులు, అభ్యుదయవాదులు, కార్మికులు మరియు కార్మికనాయకులందరు, వర్ధంతి సభలో పాల్గొనగలరని విజ్ఞప్తిలి బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,సింగరేణి కార్మికులు, వివిధ యూనియన్లు, నాయకులు, హక్కుల సంఘాలు మరియు ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు,విద్యావంతులు,మీడియా ప్రతినిధులు,రాజకీయ నాయకులు, న్యాయ నిర్ణేతలు,న్యాయవాదులు, డాక్టర్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ సీ లందరూ విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రతి ఒక్కరికి ఇదే మా ఆహ్వానం,కుటుంబ సభ్యులు %ద% పుట్ట రాజన్న, తెలిపారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం : వేసవి కాలంలో వేడి గాలులు వచ్చే అవకాశం ఉందన్న వడదెబ్బకు దూరంగా ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలను బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు సాధ్యమైనంత వరకు రావద్దని చెప్పారు. అత్యవసర పని ఉంటే తప్ప 12 ఒంటిగంట మధ్యలో బయటకు రావద్దని తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి. ప్రోగ్రాం అధికారి డైరెక్టర్ శశాంక్ దేశ్పాండే పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో నాగారం కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూప్పు శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ కాలనీ లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడిగా చరిత్ర పుటలలోకెక్కిన దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకల్లో ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,3 మరియు 4 ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలైన కలభాగుర్,



చింతలపల్లి మరియు అంగడిపేట లలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ ఆదేశాలతో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రోగ్రాం అధికారులు తెలిపినారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో కలభగుర్లో జరుగుతున్న శీతాకాల శిబిరంలో వాలంటీర్లలో మానసిక ప్రశాంతతను పెంచుటకు ప్రాణాయామము యోగా కార్యక్రమాలను శ్రీనివాస్ రెడ్డి, సురేందర్రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం భూస్వాములకు, జమీందారులు మరియు నిజాం నవాబుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అశువులు బాసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య జయంతిని జరుపుకోవడం జరిగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 ఆధ్వర్యంలో అంగడిపేట గ్రామములో సామాజిక రుగ్మతలపై అవగాహనను ప్రజలలో పెంచుటకు ర్యాలీలు నిర్వహించడం జరిగింది అని ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటేశం తెలిపినారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛభారత్ లో భాగంగా వాలంటీర్లు గ్రామంలోని ప్రధాన వీధులలో ఉన్న ప్లాస్టిక్ ను తొలగించడమే కాక ప్లాస్టిక్ వల్ల వచ్చే నష్టాలపై ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,3,4 లను చింతలపల్లి గ్రామంలో సమావేశపరిచి ఆరోగ్యముపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ గైనకాలజిస్ట్ కోమల్జిత్ కౌర్ మరియు డిస్టిక్ ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ పల్లవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి దేశము అభివృద్ధి చెందుతుందని తెలిపినారు. ప్రధానంగా స్త్రీలు, పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని దేశంలో ప్రతి ప్రాంతానికి ఇంకా ఆరోగ్య సదుపాయాలను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపినారు. పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే తల్లి ,బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని, దేశములో చిన్న పిల్లలు పౌష్టిక ఆహారము పొందకపోవడం వల్ల తలసేమియా అనీమియా పోలియో వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆరోగ్యం విషయంలో స్త్రీ, పురుషులు ప్రధాన బాధ్యత వహించడమే కాకుండా మారుమూల ప్రాంతాలలో ప్రభుత్వాలు ఆరోగ్య సదుపాయాలను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపినారు. ఆరోగ్యవంతమైన సమాజంలో ఆర్థిక అభివృద్ధి తొందరగా జరుగుతుందని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమాలలో యోగా శిక్షకులు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ కోమల్జిత్ కౌర్, జిల్లా మహిళా హబ్ కోఆర్డినేటర్ పల్లవి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజా, డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకులు దేవేందర్, అరుణ్ కుమార్, గ్రామస్తులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



దేశంలో మళ్ళీ నరేంద్ర మోడీ ప్రధాని కావాలి

**తూప్రాన్ లో బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి మెదక్, ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మెదక్ పార్లమెంటరీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని తూప్రాన్ లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని కార్యకర్తలు ఓటర్లను అభ్యర్థించారు మళ్లీ భారత దేశంలో మోడీ ప్రధాని కావాలంటే ప్రతి ఒక్కరు కమలం గుర్తుకే ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విట్టల్ మహేష్ గౌడ్, బద్రీనాథ్ నాగరాజు, మధుసూదన్, ప్రవీణ్ సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష నగదు పట్టివేత : ఎస్ఐ శివానందం

తూప్రాన్ వాస్తవ తెలంగాణా న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారిపై రెడ్డి ధాబా వద్ద ఇలాంటి ఆధారాలు లేకుండా నగదును తీసుకెళుతున్న గీతా అనే మహిళ నుంచి 100000 లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు, మహారాష్ట్రకు చెందిన గీత హైదరాబాదుకు బస్సులో వెళుతుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా లక్ష రూపాయలను తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకొని రసీదు అందజేసినట్లు ఎస్ఐ శివనంద%శీ% వెల్లడించారు, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా డబ్బులు రవాణా చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఏ ఎస్సై లక్ష్మి , సిబ్బంది పాల్గొన్నారు



# సంగారెడ్డి జిల్లా సైబర్ నేరాల గురించి కౌన్సిలింగ్ ఇచ్చిన డి.ఎస్.పి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి సైబర్ నేరాల గురించి పిల్లలు పెద్దలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది అని డిఎస్పి ఎన్ వేణుగోపాల్ రెడ్డి సంగారెడ్డి లోని సెంట్ ఆందోళన డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందరికీ సైబర్ నేరాలు ఇలా చేస్తారని పులకరించి చెప్పినారు. ఆండ్రాయిడ్ పెద్ద ఫోన్లు వాడేవారు ఫేక్ మెసేజ్లు వస్తుంటాయి వాటిని పట్టించుకోకుండా ఉండాలి ఫోన్లు చూసేందుకు సైబర్ నేరగాళ్లు ఫేక్ మెసేజ్లు పెడుతుంటారు అలాగే ఆఫర్ వచ్చిందని వెయ్యి రూపాయలు పంపండి అంటారు మీకు 50000 వస్తాయి అని చెప్తారు. మీరు వెయ్యి రూపాయలు పంపినచో మీ యొక్క అకౌంట్ నుండి డబ్బులు కాల్ చేస్తారు అలాంటప్పుడు సైబర్ నేరగాలను ఇలాంటి మోసాలకు గురికాకుండా ఉండడానికి. ఫేక్ మెసేజ్ లను సైబర్ నేరగాళ్ల చెప్పినటువంటి ఫోన్లను లేపకూడదని తెలిపారు. ఇలా టీ మోసాలను స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సెంటా తోని యాజమాన్యం ఆందోళన రెడ్డి సార్. మరియు ప్రిన్సిపల్ గారు. అలాగే సైబర్ క్రాంతి కుమార్ ఎస్సై, భాస్కర్ సార్ సీఐ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎం టిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తిరుమలను ప్రకటించిన పార్టీ జాతీయ అధ్యక్షులు అశోక్.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్



రాజు )మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ (యంటిఆర్ఎస్ఎస్) పెద్దపెల్లి జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా మేకల తిరుమల పేరును మంగళవారం యం టీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు అశోక్ ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ ఖైరతాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో యంపి అభ్యర్థిగా నియామక పత్రాన్ని మేకల తిరుమలకు పార్టీ వ్యవస్థాపకులు అశోక్ అందజేశారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ... సామాజిక చైతన్యం, సేవారంగం, అలాగే జర్నలిస్టుగా ఎన్నో రంగాల్లో మంచి గుర్తింపుని తెచ్చుకున్న మేకల తిరుమలను మా పార్టీ తరపున పెద్దపల్లి పార్లమెంట్లో పోటీలో ఉంచడం జరుగుతుందని వారికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమల మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి ఎం టిఆర్ఎస్ పార్టీలో అవకాశం ఇచ్చినందుకు, అలాగే పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు,తన నియామకానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఇస్మాయిల్ ఖాన్ పీఠం మూసిన దుర్గ భవాని వార్షికోత్సవాలు

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి



నియోజకవర్గంలోని ఈశ్వరపురం గ్రామంలో ఇస్మాల్ ఖాన్ పేట దుర్గాభవాని ఆలయంలో 23వ వార్షికోత్సవ కార్యక్రమాలు దిగ్విజయంగా ముగిశాయని ఆలయ నిర్వాహకులు బుధవారం ఇందులో లక్ష కుంకుమార్చన, రిత్వికలచే మహా యాగ నిర్వహణ, లక్ష పుష్పార్చన అమ్మవారి కళ్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు గ్రామస్తుల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగా అన్నారు. చివరి రోజు అయిన ఈరోజు ఆడపడుచులందరూ కోలాటాలతో ఆలయంలో సందడి చేశారు ప్రత్యేక నిర్వహించే వార్షికోత్సవాలకు చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ వచ్చి ఘనంగా నిర్వహించాలని ఆలయ అధికారులు తెలిపారు.

# పెద్దపల్లి గడ్డ, కాంగ్రెస్ పార్టీ అడ్డ.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖమాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.రామగుండం నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి గెలుపు కొరకు క్షేత్ర సాయిలో పనిచేయాలని కోరుకుంటను అని రాజ్ ఠాకూర్,అన్నారు.



# కల్తిపాల తయారీ కేంద్రం గుట్టురట్టు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : కల్తీపాల తయారీ కేంద్రం గుట్టురట్టు చేసిన కృత్రిమ పాల తయారీ కేంద్రాన్ని గోవిందరాజు పల్లి లో బుధవారం సంగారెడ్డి జిల్లా పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ మాట్లాడుతూ. సంగారెడ్డి జిల్లా ఆత్మకూరు మండలం గోవిందరాజు పల్లి గ్రామంలో బొమ్మ శంకరయ్య వ్యవసాయ భూమిలో ఆవులతో డైరీ ఫార్మ్ నిర్వహిస్తున్నాడు. 200 లీటర్ల ఆవుపాలతో 2000 లీటర్ల కల్తీ పాలను తయారు చేసి జోగిపేటలో విక్రయిస్తూ డబ్బులు సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి కల్తి వ్యాపారులు జిల్లాలో చాలామంది ఉన్నారని వారి ఆశతో కూడా తెలుసుకొని వారి యొక్క డైరీలను సీల్ చేయిస్తామని ఎస్పీ రూపేష్ తెలిపారు.

# వైద్య మంత్రి దామోదర్ రాజనర్సింహ ను ఘనంగా సన్మంచిన ఎఫ్డిసి చైర్మన్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం, ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను తెలంగాణ రాష్ట్ర నూతన ఎఫ్డిసి చైర్మన్ గిరిధర్ రెడ్డి, లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బౌగి మల్లిఖార్జున్ శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సీనియర్ నాయకులు బౌగి మల్లికార్జున్ యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ విజయం కోసం బాగా కష్టపడి పని



చేసి నూతన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.

# పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసిన వ్యవసాయ అధికారులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచి మండలంలో యాసంగి 2023-24 కి సంబంధించి 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తెలియజేశారు . మండలంలోని నరసింహులగూడెం ,కొత్తూరు, పాలేరు ,జక్కేపల్లి, జుజ్జులరావుపేట ,జీళ్ళ చెరువు ,చేగొమ్మ మరియు కూసుమంచి గ్రామాలలో ధాన్యము కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని , రైతులు తేమశాతం 17 % లోగా ఉండే ధాన్యాన్ని తీసుకువచ్చినట్లయితే ఈ కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తీసుకుంటారని కావున రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోగలరని కూసుమంచి మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి సూచించారు.



# ఆర్థిక సహాయం అందజేత



రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ : మండలం వెల్లంకి గ్రామంలో తలారి స్వామి అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికకాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరి వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి , నకిరేకంటి ఎల్లయ్య, జినుక శాంతి శేఖర్, కర్రే రమేష్ ,పినికేసి గోపాల్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి , కంతాల నర్సిరెడ్డి, పాశంసతీష్ రెడ్డి ఉన్నారు.

# వరికి కింటాకు 3200 గిట్టుబాటు ధర చెల్లించాలి -సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక డిమాండ్



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 03 (వాస్తవ తెలంగాణ న్యూస్) :వరికి గిట్టుబాటు ధర కింటాకు 3200 చెల్లించినప్పుడే నిజమైన రైతుకు లబ్ది చేకూరుతుందని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ రిటైర్డ్ తహసిల్దార్, న్యాయవాది ఎల్.భద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణలో వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఎలా?అనే అంశం మీద సూర్యాపేట అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మూడు సమావేశాల్లో విస్తృతంగా చర్చించి ప్రభుత్వానికి కొన్ని సూచనలు అందజేస్తున్నామన్నారు.వేసవిలోనే ప్రభుత్వం ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు వేసవిలోనే రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు సేంద్రియ ఎరువులను ప్రభుత్వమే తయారు చేసి,ఉచితంగా రైతులకు పంపిణీ చేసి భూసారాన్ని కాపాడాలన్నారు తన స్వంత భూమిపై గాని,కౌలుకు తీసుకున్న భూమిపై గాని పెట్టుబడి పెట్టి సాగుచేసి లేదా సాగుచేపించి ఆ భూమిలో పండిన పంటను అమ్ముకునే అధికారం ఉన్న వ్యక్తినే రైతుగా గుర్తించాలని, వారికే కిసాన్ కార్డులను మంజూరు చేయాలని,ఇలా చేస్తే కౌలు రైతుల సమస్య కూడా పరిష్కారం అయినట్టే అన్నారు.కిసాన్ కార్డులు ఉన్నవారికే పెట్టుబడి సాయం(క్రాప్ లోన్),పంటల బీమా,పంట నష్ట పరిహారం ,సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు,కలుపు మందులు,పురుగు మందులు అందించాలన్నారు.ఒక ఎకరానికి 40000 చొప్పున పెట్టుబడి సాయం(క్రాప్ లోన్)బ్యాంక్ ల ద్వారా అతి సులభంగా మంజూరు చేయాలన్నారు.ప్రభుత్వ దుకాణాల ద్వారానే యాభై శాతం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు,కలుపు మందులు,పురుగు మందులు అందించాలని,అప్పుడే కల్తీ నిరోదించబడుతుందన్నారు ప్రీమియం చెల్లింపుతో సంబంధం లేకుండా సాగు చేసిన పంటలు అన్నింటికి భీమా సౌకర్యం కల్పించాలన్నారు.పంట నష్ట పరిహారం ఎకరానికి 20000 చెల్లించాలన్నారు.ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్ లు ఉచితంగా అందించాలన్నారు.రైతులు దాన్యం నిల్వ చేసుకునేందుకు శీతల గిడ్డంగులు నిర్మించాలన్నారు.రైతుల నుండి నేరుగా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని,మిల్లర్లు కొనకుండా చూడాలన్నారు. సెంటర్ లో ధాన్యం కాంటా అయిన తరువాత ధాన్యం తడిసిన అది ప్రభుత్వ భాద్యతే అవుతుంది అన్నారు.పంటమార్పిడి విధానాలను ప్రోత్సహించాలన్నారు. అపరాలు,కూరగాయలు, నూనెగింజల సాగుకు ఆటంకంగా పరిణమించిన కోతుల బెడదను ప్రభుత్వమే నివారించాలన్నారు.కోతులకు సంతానోత్పత్తి నిరోధక టీకాలు వేయాలని, సామాజిక వనాలలో పండ్ల మొక్కలను పెంచాలన్నారు. రైతు బంధు పథకం 5 ఎకరాల లోపుకు పరిమితం చేయాలన్నారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో వేదిక కో-కన్వీనర్ రేపాక లింగయ్య,%ూ×ఖజ% నాయకులు దంతాల రాంబాబు,వేదిక సభ్యులు అబ్దుల్ కరీం,చామకూరి నర్సయ్య,ఆవుల నాగరాజు,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి విర్ శివాజీ కీ నాగారం బిజేపి అధ్వర్యంలో ఘనంగా నివాళి

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం:భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపనతో, మొఘల్ ఆక్రమణదారులకు ఈ దేశ వీర పుత్రుల శౌర్యాన్ని చాటినా శ్రీ.ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా సాయి సంజీవ్ నాగర్ నాగారం లోని ఆ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ కీ నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి బిజేపి అధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ గౌరవ చైర్మన్ శ్రీ చంద్రా రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కాగితాల నిత్యానందం, టి, మాధవరావు, నక్క కిషోర్ గౌడ్, టి సూర్య శేఖర్ రెడ్డి, అక్కల సురేష్ కుమార్, డి శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి



రామక్కపేట రవీందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు భాను ప్రకాష్,, జూపల్లి నరేష్, రాకేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, కమలాకర్, ఫణి కుమార్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బి.ఎస్.పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా శశికాంత్ గిర్కల



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బంగ్లా మీర్జాపూర్ గ్రామానికి చెందిన నవ యువ నాయకులు శశికాంత్ గిర్కల గారిని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మంద ప్రభాకర్ గారు నియమించారు.ఈ సందర్బంగా శశికాంత్ గిర్కల మాట్లాడుతూ, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ మరియు మెదక్ పార్లమెంట్ అభ్యర్తుల గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో పూర్తిగా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేసారు. తన పైన నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సెంట్రల్ కోఆర్డినేటర్ మంతపురం బాలన్నా, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ గొల్ల గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శశికాంత్ గిర్కలను జిల్లాలోని ముఖ్య నాయకులు అందరు అభినందించారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:- సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం చప్టా(%ఖ%) గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ సునీత జైపాల్ కుమారుడు కుమార్తె గార్ల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగప్పా,నాయకులు సంతోష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంగన్న, పండరి, సతీష్ పాల్ రెడ్డి,తదితరులు ఉ



# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం.కొడారి వెంకటేష్

రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ : భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. బుధవారం భువనగిరి అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద నిర్వహించిన దొడ్డి కొమురయ్య 97 వ జయంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి నిజాం నవాబు ఏర్పాటు చేసుకున్న రాజాకార్ ప్రైవేటు సైన్యం, దొరలు, జామీందారుల ఆగడాలకు వ్యతిరేకంగా చేపట్టిన శాంతియుత రైతాంగ పోరాట ఉద్యమంలో దొడ్డి కొమురయ్య పై రజాకార్లు కాల్పులు జరిపి ఆయన ప్రాణాలు బలిగొన్నారని ఆయన తెలిపారు.ఆ తరువాత తెలంగాణలో గుప్తల సంఘం, సాయుధ పోరాట సంఘాలు ఏర్పడి తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేసి రజాకార్ల నుండి విముక్తి కల్గించారని ఆయన తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కూడా శాంతియుతంగా జరుగుతున్న సమయంలో కాసోజు శ్రీకాంత్ చారి మరణంతో తీవ్ర రూపం దాల్చిందని ఆయన అన్నారు. తొలి అమరుల స్ఫూర్తితో ప్రజలు పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని ఆయన అన్నారు. నేటి యువత తొలి అమరులైన దొడ్డి కొమురయ్య, కాసోజు శ్రీకాంత్ చారిల జీవిత చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేసి, భవిష్యత్తు తరాలకు అందించటానికి కృషి చేయాలని ఆయన



పిలుపునిచ్చారు. తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్, గుండె బోయిన వీరేష్ యాదవ్, పర్వతం కృష్ణ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, బద్దుల అశోక్ యాదవ్, శ్రీ రాం శరత్ యాదవ్ ,రాసాల రణధీర్ యాదవ్, మాదరబోయిన నరేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్ కందుల విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి లో దొడ్డి కొమరయ్య జయంతి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :తెలంగాణ భగత్ సింగ్ గా పేరుగాంచిన దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా బుధవారం మల్కాజిగిరి చౌరస్తాలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కాష నగేష్ కురుమ. ఈ సందర్భంగా కాష నగేష్ కురుమ మాట్లాడుతూ దొరల నిరంకుశ పాలన నుండి విముక్తి పొందడానికి, తన ప్రాణాలు పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణ రైతంగా సాయిధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.




# ఘనంగా వడ్డే రాజుల ఎల్లమ్మ పండుగ



బాలెం లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర తండోప తండాలుగా తరలివచ్చిన భక్తులు

సూరపేట టౌన్, ఏప్రిల్ 03(వాస్తవ తెలంగాణ న్యూస్ ) : సూర్యాపేట జిల్లా కేంద్ర పరిధిలోని బాలేంల గ్రామంలో మంగళ వారం వడ్డే రాజుల శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం పండుగ ను శివరాత్రి శేఖర్ సహకారం తో ఘనంగా నిర్వహించారు. వడియ రాజుల మహోత్సవం సందర్భంగా శ్రీ. రేణుక ఎల్లమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు వెదురు బొంగు బట్టలతో ఎల్లమ్మ తల్లి బాందివాల తో ఊరేగింపు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పునకాలతో ఊగుతూ నృత్యాలు చేసి ఆడి పాడారు.ఈ సందర్భముగా శివరాత్రి శేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వడియ రాజుల మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మేకలు,గొర్రె పోతులను ఊరేగించి మరుసటి అమ్మవారికి బలి ఇచ్చి జాతర పరిసమాప్తి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమము లో శివరాత్రి కుటుంబ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028